

# సోనియా రాక ప్రాణవాయువా? ప్రాణదానమా?

ఎట్టకేలకు, చిట్ట చివరకు సోనియా గాంధీ రాజకీయ అరంగేట్రం చేశారు. దాదాపు ఆరేళ్ల అజ్ఞాత వాసంలో వున్నట్లుగా, తపస్సు చేసే మునిపత్ని వలె వుండిన ఆమె ప్రజలలోకి వస్తున్నారు. అవసాన దశలో, ఆసన్నది లేక, భవిష్యత్ అంధకార బంధురమై పోయిన స్థితిలో వున్న కాంగ్రెస్‌కు వూపిరి పోస్తున్నది పరిణామం.

సోనియా మొదటి నుంచి రాజకీయాలకు విముఖురాలు, ఇందిరమ్మ ఇండియాకు రారాణిగా వెలుగొందే రోజులలో

రాజీవ్ మరణానంతరం సోనియాను పదవి చేపట్టమని అడగని వారు లేరు. ఎందరెన్ని విధాల బ్రతిమలాడినా ఆమె అందుకు అంగీకరించ లేదు. ఆమెకు పదవీ కాంక్ష వుంటే - ఆరోజు నుంచి ఈ ఆరేళ్లలో ఎప్పుడు, ఏ క్షణంలో కావాలను కొంటే అప్పుడు ప్రధానమంత్రి పదవి ఆమె వళ్లో వచ్చి వాలివుండేది. కాని దాన్ని గడ్డిపరక క్రింద తీసిపారేసి తనమానాన తాను ఇంటికి, పరిమితమై పోయారామె. అటువంటి సోనియా గాంధీ ఇప్పుడు ఎన్నికల ప్రచారానికి సిద్ధం

ప్రాధాన్యం ఏ మాత్రం తగ్గలేదనడానికి ప్రబల నిదర్శనమీ సంబంధం. సీతారాం కేసరి నేతృత్వంలో ఎన్నికల్లో పోటీ చేస్తే బ్యాలెట్ పెట్టెలు తమను పాతాళానికి త్రుంచి పారేస్తాయనే భయంతో, గట్టుతెగిన చెరువు నీటి ప్రవాహం వలె కాంగ్రెస్‌ను వదలి వెళ్లిపోతుండిన నాయకులందరూ అదే స్పీడుతో గోడకు కొట్టిన బంతుల వలె వెనక్కు పరుగెత్తుక వస్తున్నారు. దేశ వ్యాప్తంగా కార్యకర్తలలో ఉత్సాహం పరవళ్లు త్రొక్కుతూంది. దాదాపు పార్టీ ఉనికి

అంతరించి పోయిందనుకున్న ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలలోనూ పునరుత్తేజం గోచర మౌతున్నది. ఒక్క వారం వ్యవధిలో ఇంత మార్పు అత్యంతాశ్చర్య కరం.

సోనియా ప్రవేశం వల్ల కాంగ్రెస్‌కు జరిగిన మరొక ప్రధాన ఉపయోగం - క్రైస్తవ, మహమ్మదీయ ఓటర్ల సానుకూలత. భారత దేశంలో మైనారిటీల సంక్షేమానికి నెహ్రూ, ఇందిరమ్మ కుటుంబాల కంటే అధికంగా

కొరవ 8 పేజీలో

# అధికారం చేరువ కు వచ్చిన బిజెపి అగాధం పాలౌతుందా?



రాజీవ్‌గాంధీని వివాహ మాడారామె. అయితే ఆ ఉన్నతే స్థితిలోనూ తన భర్త రాజకీయాలకు దూరంగా, విమాన పైలట్‌గా వుండడాన్నే వాంఛించారామె. సంజయ్ గాంధీ ఆకస్మిక మరణంతో ఒంటరి తనంతో బాధపడే తల్లికి తోడుగా వుండడానికి విధిలేని పరిస్థితులలో రాజీవ్ రాజకీయాలలోకి వచ్చారు కాని - లేకుంటే ఆయన పైలట్‌గానే వుండిపోయి వుండేవారు.

కావడం - కేవలం మునిగి పోబోతున్న కాంగ్రెస్ పడవను రక్షించే ఉద్దేశం తప్ప మరే కారణమూ వుండబోదు.

సోనియా రంగ ప్రవేశంతో కాంగ్రెస్‌కు ఎక్కడలేని ఉత్సాహం వచ్చేసింది. ఒక్క కాంగ్రెస్‌లోనే కాదు - యావత్ రాజకీయ పార్టీలు, నేతలలో కలకలం రేగింది. భారత ప్రజా జీవితంలో నెహ్రూ కుటుంబ పాత్ర,

# ఆర్థిక మంత్రి సైతం వూహించని విజయం!

## వేలకోట్ల నల్లధనం వెలికి వచ్చింది!

దేశంలో నల్లధనాన్ని వెలికి తీయడానికి ఆర్థిక మంత్రి చిదంబరం ప్రవేశపెట్టిన విడిఎస్ పథకం సూపర్ సక్సెస్ అయ్యింది. చిదంబరం సైతం తన పథకానికి ఇంత మంచి ప్రజా ప్రతిస్పందన లభిస్తుందని వూహించి వుండరు. డిసెంబర్ నెల చివరికి వచ్చే సరికి - సినిమాహాల్ దగ్గర టిక్కెట్ల కోసం వలె తమ నల్లధనం వివరాలు వెల్లడించడానికి వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు క్యూలలో నిలబడ్డారు. ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసు, హైదరాబాదు, అహమ్మదాబాదు, బెంగుళూరు వంటి ప్రధాన నగరాలలోనే కాక - పలు జిల్లా కేంద్రాల నుంచి సైతం వేల సంఖ్యలో నల్లధనం డిక్లరేషన్లు కుప్పలుగా వచ్చి

పడ్డాయి. ఈ పథకం ద్వారా 5 నుంచి 6 వేల కోట్ల వరకు పన్ను లభిస్తుందని ఆర్థికమంత్రి భావించారు. ఆయన అంచనాలో దేశంలో 40వేల కోట్ల రూపాయల మేర నల్లధనం వుంటుందని భావించారు. కాని ఈ పథకం ద్వారా దాదాపు 15వేల నుంచి 20వేల కోట్ల వరకు పన్ను ఆదాయం లభించిందని చెప్తున్నారు. అంటే దాదాపు 60 వేల కోట్ల రూపాయల నల్లధనం పబ్లిక్‌గా రంగంలోకి వచ్చిందన్న మాట. ఇది కాక ఇంకా అంత మొత్తం నల్లధనంతా పథకం పరిధిలోకి రాకుండా ఇప్పటికి దాగి వుండి వుంటుందన్నది అందరూ వప్పుకొని తీరవలసిన నిజం. దీన్ని బట్టి అర్థం

కొరవ 8 పేజీలో

# రాశిసిమెంట్ స్వాధీనానికి పోటాపోటీ

ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత లాభదాయకంగా నడుస్తున్న రాశి సిమెంట్‌ను తమ స్వాధీనంలోకి తెచ్చు కోవడానికి ఇండియా సిమెంట్స్ కంపెనీ విశ్వ ప్రయత్నం చేస్తూంది. వారు ఇప్పటికే 6 శాతం షేర్లను మార్కెట్‌లో కొనుగోలు చేసేశారు.

రాశి సిమెంట్ ఈక్విటీ 16 కోట్లు మాత్రమే. నెల క్రితం వారి షేర్ ధర కేవలం 55 రూపాయలు వుండింది. అంటే వారి మార్కెట్ క్యాపిటలైజేషన్ 20 కోట్ల లోపు. ఇందులో 26 శాతం వాటా పొంద గలిగితే (25 కోట్ల రూపాయల విలువ) కంపెనీపై పెత్తనం లభిస్తుంది. రాశి సిమెంట్ వంటి ఫ్యాక్టరీ ఇప్పుడు కట్టాలంటే కనీసం 600 కోట్ల రూపాయల వ్యయమౌ తుంది. ఇండియా సిమెంట్స్ కంపెనీకి ఇప్పుడున్న ఉత్పత్తి సామర్థ్యానికి రాశి వారి 20 లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యం జతకలిస్తే దేశంలోనే అతి పెద్ద సిమెంట్ కంపెనీలలో ఒకటిగా గుర్తింపు పొందు తుంది. ఆ గుర్తింపును అత్యంత చవకగా పొందడం కోసమే ఇండియా సిమెంట్స్ కంపెనీ రాశిపై పడింది.

అయితే రాశి యాజమాన్యం ఈ టేక్‌ఓవర్ ప్రయత్నాన్ని గట్టిగా ప్రతిఘటిస్తున్నారు. వారికి ఇందులో 35 శాతం వాటా వుంది. దాన్ని పెంచుకోవడానికి ఐసిఐసిఐ దగ్గర వుండిన 3 లక్షల షేర్లను ఒకేసారి కొనేశారు. ఈ

**బిజినెస్ న్యూస్**

**డాక్టర్ ఎ. దుర్గాప్రసాద్**

పోటా పోటీలో షేర్ ధర అమాంతం పెరిగి పోయింది. ఇప్పటి రేటు రు116లు అమ్మేవాళ్లు లేరు.

ఈ పోటీలో ఈ షేర్ ధర ఇంకా పెరిగి పోవచ్చు. అయితే సాధారణ ఇన్వెస్టర్లు దాని జోలికి పోకపోవడం మంచిది. షేర్ ధర నిలబడిన తర్వాత అమ్ముకోవడం సరైన నిర్ణయం.


**జమీన్‌రైతు చందా**

| | |
|---|---|
| సంవత్సరచందా | రూ.100లు |
| ఆరు నెలలకు | రూ.50లు |
| విడిప్రతి | రూ.2- |



విజయ

వక్కపొడి

ఫోన్: 323372

Pepe Jeans | Wrangler WAIST IN BEAM | Lee Cooper | KILLER JEANS | LAWMAN JEANS | TEXAS | WALKER JEANS | New Port | Clifford

అన్ని ప్రముఖ కంపెనీల రెడీమేడ్ దుస్తులు లభించే ఏకైక రెడీమేడ్ షోరూం

jeans park

A HOUSE OF READYMADES FOR GENTS & BOYS

R.R. STREET, NELLORE - 524 001, A.P., Ph: 330944

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

ZODIAC | CELEBRITY | Reebok | duke | GITANE | Dixon | JUS

...ఎన్నికల ముచ్చట్లు

నెల్లూరు జిల్లాలో పార్లమెంటు ఎన్నికల సంరంభం ఇంకా ప్రారంభం కాలేదు. ఆడపాదడపా అభ్యర్థులను కునేవారు పత్రికలకు ప్రకటన లివ్వడం, పెద్దలనుకొన్న వారిని పరామర్శించడం తప్ప ఎవరూ ప్రచార రంగంలోకి దిగలేదు.

నెల్లూరు నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ఖరారై పోయివుంది. పనబాక లక్ష్మికి అభ్యంతరం చెప్పేవారు లేరు. ప్రజలలో, కార్యకర్తలలో సానుకూలత వుంది. ఆమెకు ప్రత్యర్థి ఇప్పటి వరకు సిపిఎం భానురాజే. అయితే సిపిఎంను వేరే జిల్లాకు మార్చి, ఈ సారి ఈ సీటు మనమే తీసుకుందాం సార్ అని చంద్రబాబును అభ్యర్థించారట జిల్లా తెలుగుదేశం నేతలు. మంత్రి చంద్రమోహన్ రెడ్డి ఈ వాదానికి కారణమై వెట్టుంది. తెలుగుదేశం అభ్యర్థిని నిలబెడితే లక్షకు తగ్గని మెజారిటీతో గెల్పిస్తానని చంద్రబాబుకు హామీ ఇచ్చినట్లున్నాడు మంత్రి. గూడూరు, కోవూరులలో నల్లపరెడ్డి ఆత్మకూరులో సంజీవరెడ్డి తెచ్చిపెట్టే మెజారిటీ చాలు గెలవడానికి అంటున్నారాయన.

మంత్రి చంద్రమోహన్ రెడ్డిని నమ్మడానికి లేదు; బయటకు చెప్పే మాటకు, లోపలి ఆలోచనకు పొంతన వుండదు. సిపిఎం తన సీటును ఎటూ వదలుకోదని గట్టిగా తెలిసిన వాడు కాబట్టి - తెలుగుదేశం అభ్యర్థి అయితే గెల్చి తీరతాడని తాను ఢంకా భజాయించి చెప్తే -రేపు ఓడిపోయినా నింద తనపై పడదని ఈ నటన చేస్తుంత వచ్చు. నిజంగా ఆయన తెలుగుదేశం అభ్యర్థిని కోరుతుంటే మాత్రం - వాస్తవాలను చూడలేని గ్రుడ్డి వాడి క్రింద పరిగణించాల్సిందే!

నెల్లూరులో బిజెపి సానుకూలత అధికంగా కన్పడుతూంది. ఇది ఓట్ల వరకే తప్ప, సీట్లకు పనికి రాదన్నది పరిశీలకుల అభిప్రాయం. అయితే పల్లెల్లోనూ ఈసారి బిజెపికి ఛాన్సిచ్చి చూద్దామనే చర్చ విన్పడుతూంది. వీరు చీల్చే ఓట్లు తెలుగు దేశానివా, కాంగ్రెస్‌వా అన్నది వేచి చూస్తే కాని తెలియదు. అందుకింకా సమయం వుంది!

ఒంగోలులో కాంగ్రెస్ అభ్యర్థి లెక్క ప్రకారం మాగుంట పార్వతమ్మ గారే. పార్టీ పరంగా ఆమె మార్పు జరగదు. కాని అంటే అభ్యంతరాలున్నాయని, ప్రతిఘటన ఎదురౌతున్నదని ఒక వార్త. లోగుట్టు పెరుమాళ్ళ కెరుక. తెలుగు దేశం అభ్యర్థి మేకపాటి రాజమోహన్ రెడ్డి సీరియస్‌గా ఏర్పాట్లు చేసుకొంటున్నారు. ఆయనకు అక్క బలంగా వుంది. ఇక్కడా బిజెపి ప్రమేయం బాగా కన్పిస్తూంది. రిక్షా వాడి స్థాయిలోనూ కమల జపం విన్పిస్తున్నది. కానీ ఇక్కడ బిజెపికి సరైన అభ్యర్థి లేదు, పార్టీ యంత్రాంగమూ లేదు.

తిరుపతిలో కాంగ్రెస్ క్యాండిడేట్ ఎన్. సుబ్రహ్మణ్యామే; మార్పు అన్నది కేవలం వదంతి మాత్రమే. తెలుగుదేశం తరపున నిలబడాలన్న ఉరఉర మంత్రి పరసా రత్నంలో పుష్కలంగా వుంది. ఉన్నది పోయి, వుంచుకున్నది పోయి అన్న విలాపం వినలేతాం - రత్నం నోట నుండి - ఎన్నికల తర్వాత! బిజెపి ప్రస్తావనే లేదిక్కడ.

ఈ వారానికి ఎన్నికల ముచ్చట్లివి, ఉటుసుపోకకు రాయడం తప్ప, కొత్త సమాచారమేదీ లేదు.

## బాపట్లలోనే జనార్ధనరెడ్డి పోటీ

రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి బాపట్ల నుంచి పోటీ చేయడం దాదాపు ఖాయమై పోయినట్లే భావించాలి. నరసరావు పేటకు వెళ్లాలన్న వూగిసలాట మొదట్లో వుండింది కాని, ఇప్పుడు బాపట్లపైనే గురి స్థిరపడింది.

కొరవ ఏడవ పేజీలో

**కొట్లు బాడుగకు**

నెల్లూరు పట్టణ నడిబొడ్డున ఎసి సెంటర్ వద్ద నిర్మలా కాఫీవర్క్స్ మిద్దెపై గల షాపురూమ్ బాడుగకు ఇవ్వబడును.

కావలసినవారు ఈ క్రింది అడ్రస్ నందు సంప్రదించ వలెను.

**నిర్మలా కాఫీవర్క్స్**

ఏసి సెంటర్, నెల్లూరు, ఫోన్: 323280, 323886

TEXMO ట్రేడ్‌మార్క్

ఏకైక డీలరు: **శ్రీ లక్ష్మీ గణపతి ఇంజనీరింగ్ కంపెని**

సుబేదారుపేట రోడ్డు, నెల్లూరు // Ph: 324865 (S), 326637 (R)



హెచ్చరిక:

"టెక్స్‌మో" మోటారు కొనుగోలు చేయునపుడు "టెక్స్‌మో ట్రేడ్‌మార్క్"ను చూసి కొనుగోలు చేయగలరు. నకిలీలను చూసి మోసపోకండి.



ప్రొ॥ Y. సుబ్బయ్య

తయారీ దారులు: ఆక్వాసబ్ ఇంజనీరింగ్ - ఆక్వా పంప్ ఇండస్ట్రీస్, కోయంబత్తూరు.

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు

**Nirma's**


**SHIRTS**

Anamvari Street, Nellore - 1

*Shirts Onwards*
*Rs. 45/- to Rs. 350/-*

*Pants Onwards*
*Rs. 110/- to Rs. 300/-*

**హృదయపూర్వక అభినందన శుభాకాంక్షలు**



శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి
మాజీ ముఖ్యమంత్రి

శ్రీ ఆనం వివేకానందరెడ్డి
నెల్లూరు మున్సిపల్ ఛైర్మన్

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి
మాజీ మంత్రివర్యులు

శ్రీ చీదెళ్ళ వెంకటేశ్వర్లు
నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి

శ్రీ నున్నా వెంకట సురేంద్ర
నెల్లూరు జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జనరల్ సెక్రటరీ

మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి గారి ఆశీస్సులతో, ఆనం సోదరులు శ్రీ వివేకానందరెడ్డి గారు, శ్రీ రామనారాయణ రెడ్డి గార్ల సహకారంతో నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా నియమితులయిన మా అప్పుడు, నెల్లూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ చీదెళ్ళ వెంకటేశ్వర్లు గారికి, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జనరల్ సెక్రటరీగా నియమితులైన చీదెళ్ళవారి స్వంతం మాజీ ఛైర్మన్, యువకుడు, ఉత్సాహవంతుడు అయిన శ్రీ నున్నా వెంకట సురేంద్రకు ఈ శుభతరుణాన మా హృదయపూర్వక అభినందన శుభాకాంక్షలు.

కె. రామయ్య
ప్రొప్రైటర్, వెంకట కళ్యాణి రైస్‌మిల్

యం. నాగేశ్వర రావు
బ్యాంబలర్ మర్చంట్, మండపాల వీధి, నెల్లూరు

జి. మల్లికార్జునరావు
లారీ ఓనర్

ఎన్. గోవిందయ్య
ప్రొ: శ్రీ విష్ణు రా & బాయిల్డ్ రైస్‌మిల్ కాంప్లెక్స్, అల్లీపురం

జి. శ్రీధర్‌రెడ్డి
కాంగ్రెస్ కార్యకర్త

పి. జయరామిరెడ్డి
మణికంఠ రైస్‌మిల్, శెట్టిగుంటరోడ్డు, నెల్లూరు

# నెల్లూరు ముచ్చట్లు

ఆరవ పేజీ తరువాయి

జనార్ధనరెడ్డి బాపట్లకు వెళ్లడం నెల్లూరు, తిరుపతి కాంగ్రెస్ అభ్యర్థులకు సంకటం. జిల్లాలో కాంగ్రెస్ వాదులను క్షణక్షణం ముల్లుగ్గర పెట్టి పొడిచి ఎన్నికల్లో పనిచేయించడం అలవాటు ఆయనకు. ఆయనవలె జిల్లా మొత్తాన్ని సమన్వయం చేయగల నాయకుడు మరొకరు లేరు. ఆ లోటు ఎట్లా తీర్చబోతారో వేచి చూడాలి.

నెల్లూరులో పోలింగ్ ఫిబ్రవరి 16 తేది నెల్లూరు జిల్లాలోని మూడు నియోజక వర్గాలకూ తొలి దశలోనే - అంటే ఫిబ్రవరి 16 తేది పోలింగ్ జరగ వచ్చునని అంచనా. నామినేషన్ల విత్‌డ్రాయల్స్‌కు, పోలింగ్‌కు కేవలం పక్షం రోజులే ఎడం; ప్రచారం ఖర్చు, వంటి అలసట తగ్గుతాయి అభ్యర్థులకు.

## జడ్‌పి రావణకాష్టం రగులుతూనే వుంది!

జిప ఛేర్మన్ డాక్టర్ ఎన్. నాగ భూషణమ్మను కుర్చీ నుంచి దింపి, ఇంటికి పంపాలన్న మంత్రి చంద్రమోహన్ రెడ్డి కోరిక తీరడమే లేదు. అవిశ్వాస తీర్మానంలో నెగ్గినప్పటికీ, ఫలితం ప్రకటించ కుండా హైకోర్టు స్టే ఇచ్చి వుంది. తీర్పు ఇంకా వెలువడ లేదు. కోర్టు చెప్పే వరకు నాగభూషణమ్మే ఛేర్మన్.

ఆమె ఛేర్మన్‌గా వున్నంత కాలం జిప సమావేశాలను జరగనివ్వమని భీష్మించుకుని కూర్చుని వున్నారు తెలుగుదేశం జిప సభ్యులు. మొన్న 29 తేది సమావేశానికి కోరం లేకుండా చేసి, వాయిదా వేయించారు.

## భారత్ గ్యాస్ దోపిడీ

నెల్లూరులో కొత్తగా గ్యాస్ కనెక్షన్లు కోరేవారికి భారత్ గ్యాస్ ఏజన్సీ ద్వారా బుకింగులు జరిపారు. 10వేల 100 దరఖాస్తులు వచ్చాయట. అధికారుల ఆదేశం ప్రకారం ఒక్కొక్క కనెక్షన్‌కు వెయ్యి రూపాయలు తీసుకోవాలి; కానీ ఆ కంపెనీ వాళ్లు యాభై రూపాయలు అదనంగా దండారు. ఒకే ఒక్క రోజులో 5 లక్షలు దోచుకున్నారు జనం దగ్గర.

దోపిడీ జరగని ప్రదేశమే లేదా ఈ పుడమి మీద?

## అంకయ్యగౌడ్ పిచేమూడ్

పొదలకూరు మాజీ సారా సామ్రాట్టు రావుల అంకయ్య గౌడ్ తెలుగుదేశం పార్టీలోకి వెళ్లాలనే ఆలోచన మానుకొని, కాంగ్రెస్‌లోకి వచ్చేశాడు. క్షణక్షణ భంగురముల్ గౌడ్‌గారి చిత్తముల్.

## రామనారాయణ సన్నాహక సభ

రాపూరులో పార్లమెంట్ ఎన్నికల ప్రచార సన్నాహానికి ఒక సభ జరిపించాడు ఆనం రామనారాయణ రెడ్డి. ఆనం కుటుంబ పరంగా సంజీవరెడ్డి గోడ దూకితే నెరసిన తలలేని కొరతను తీర్చడానికి కాబోలు ఆనం భక్తవత్సలరెడ్డి గారిని వేదికెక్కించారు. సర్వజన ప్రియుడుగా, సదా విశ్రాంతి తన కార్యక్రమంగా, రాజకీయాలకు దూరంగా సరదా కాలక్షేపం చేస్తున్న భక్తవత్సలరెడ్డి గారికి అనవసర ఆయాసం పాపం! అసమ్మతి వీరులు జెకె రెడ్డి, మాదాను గంగాధరం ఈ సభలో పాల్గొనడం విశేషమనుకొంటే విశేషమే!

## తెలుగు శిక్షణ

ఎన్నికల రణరంగంలో సైనికుల వలె వ్యవహరింప జేయడానికి తమ కార్యకర్తలకు జిల్లా వ్యాప్తంగా శిక్షణా తరగతులు నిర్వహించారు తెలుగు దేశం నేతలు. మంత్రుల ఉపన్యాసాలతో వారి చెవులు చిల్లులు పడ్డాయి పాపం!

* * *


నెల్లూరుజిల్లా గ్రామ స్వరాజ్య సంఘం, కందుకూరు

నూతన సంవత్సర మరియు సంక్రాంతి పండుగల సందర్భంగా

**30% రిబేటు**

16.12.97 నుండి 21.1.98 తేది వరకు ఇవ్వబడును.

పొందూరు, పాలియస్టర్, శిల్కులపై కూడా 30% రిబేటు ఇవ్వబడును.

గమనిక: నెల్లూరు టౌన్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల వారి అనుమతి పొందిన ఖాదీ గ్రామోద్యోగ భాండారు ఇది ఒక్కటే అని గమనించ ప్రార్థన.

మేనేజరు

**ఖాదీ భాండారు**

అలంకార్ లాడ్జి ఎదురుగా, కాపువీధి, నెల్లూరు



**పాలిటెక్నిక్ '98 లాంగ్‌టర్మ్**

26తేది నుండి మూడవ బ్యాచ్ ప్రారంభం. హాస్టల్ వసతి కలదు. హాస్టల్ మరియు రెగ్యులర్ కోచింగ్ కలదు.

Estd: 1989 Ph: 328843

**సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ**

దారకాని వీధి, నెల్లూరు - 1



*Wish You Happy New Year 1998*

**Without EAMCET / ECET Become An Engineer**

**A.M.I.E. = BE / B.Tech**

Eligibility: Inter (MPC)
Polytechnic (Diploma)

Classes on: 15 December

**GR COLLEGE**

Opp. Telegraph Office, Nellore - 524 001



RVR ESTATES

**నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలతో**

ఈ నూతన సంవత్సరంలో మన "బాబానగర్"లో ప్లాటు కొని స్వగృహము నిర్మించుకొనగలరని మా ఆశయం. చల్లని వాతావరణం, చక్కని విశాలమైనరోడ్లు, రోడ్లకిరువైపులా చెట్లు, విద్యుత్ డ్రైనేజీ మొదలగు ప్రాథమిక సౌకర్యములతో కృష్ణపట్నం పోర్టు,సిటీరోడ్డు ప్రక్కన, నెల్లూరు పట్టణమునానుకొని అలరారుచున్న మన బాబానగర్‌లో ఈ రోజే మీరు అడ్వాన్సు చేసి ప్లాటు రిజర్వు చేసుకోగలరు.



ఆర్.వి.రాజు

**R.V.R.ESTATES**
మెయిన్‌రోడ్, రామలింగాపురం,నెల్లూరు.ఫోన్: 327385

**రాజు హార్డ్‌వేర్స్ & పెయింట్స్**
ఆర్టీసి దగ్గర, నెల్లూరు.ఫోన్: 328915



నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో డిసెంబరు 29 నుండి జనవరి 7 వరకు

తరతరాలుగా ప్రఖ్యాతి చెందిన **రాయవరపు** వారి పండుగ ప్రత్యేక కానుక

పట్టు చీరలు, పట్టు పావడాలు, మైసూర్ శిల్క్, శిల్క్‌ప్రింటెడ్ మరియు అన్నిరకముల ఫ్యాన్సీ చీరలపై **50%** డిస్కౌంట్

ప్రత్యేక ఆకర్షణ రూ. 100/- లకే చీర

**రాయవరపు శంకరయ్య & సన్స్**
ట్రంకురోడ్డు - నెల్లూరు.
Ph : 326360



**శుభాకాంక్షలు**

మా సంస్థ ఆరు సంవత్సరములు పూర్తి చేసుకొని ఏడవ సంవత్సరములోనికి అడుగిడుతున్న శుభ సందర్భంలో అందరికీ...

**నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు**

... సి. ప్రవీణ్‌కుమార్ రెడ్డి

Kwality Wall's

Nellore District Distributors for Kwality Ice Creams

**KSK Agencies**
No. 11 & 12, Siva Sai Complex
Pogathota, Nellore, Ph: 329453



**డిస్కౌంట్ రేట్ల కన్నా తక్కువ ధరలు**

నూతన సంవత్సర, సంక్రాంతి వైభవాలు మీ కోసం క్రొత్త సంవత్సరంలో కనీవినీ ఎరుగని రీతిలో అన్ని రకాల వస్త్రాలపై **సూపర్ డూపర్ ఆఫర్**

స్వయంగా విచ్చేసి పరిశీలించి కొనుగోలు చేయండి.

సూరత్ శిల్క్ చీరలపై గొప్ప తగ్గింపు ధరలు

**సూపర్ ఆఫర్ లో సూపర్ ఆఫర్**

కంచి సొసైటీ మాస్టర్ వీవర్స్‌చే కంచి పట్టు చీరల తగ్గింపు ధరల అమ్మకం.

డిగ్‌జామ్, విమల్, రేమాండ్స్, దినేష్ మొదలకు ప్రఖ్యాత మిల్లుల సూటింగ్, షర్టింగ్‌లపై గొప్ప తగ్గింపు ధరలు.

**చందన రెడీమేడ్ గార్మెంట్స్**
సకుటుంబ వస్త్ర ప్రపంచం

**చందన**
షాపింగ్ మందిర్
ట్రంక్ రోడ్, ఫోన్ : 323420,
నెల్లూరు.

హోల్‌సేల్ రేట్లకే రిటైల్ అమ్మకం చేసే ఏకైక సంస్థ

# దాసరి తోక ముడిచాడెందువల్ల?

దాసరి నారాయణరావు గారు తమ "తెలుగుతల్లి" పార్టీ స్థాపనను ఆరు నెలల పాటు వాయిదా వేసేశారు; తాను ఆరంభ శూరుణ్ని మాత్రమేనని మరోకమారు నిరూపించుకొన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు వ్యవధి చాలా తక్కువ వుంది కాబట్టి, అసెంబ్లీ ఎన్నికల నాటికి రంగంలో దూకుతానని వివరణ ఇచ్చుకున్నారాయన. కాని ఈ వివరణ కేవలం కుంటి సాకు మాత్రమే. పార్లమెంట్ ఎన్నికల ప్రకటన వెలువడింది కాబట్టే తాను పార్టీ పెడుతున్నానని ప్రకటించిన వారాయన.

తన చారిస్మా పట్ల తను పెంచుకొన్న అతిశయమే, భ్రమలే ఆయనిట్లా చులకనై పోవడానికి కారణం. తాను పార్టీ పెట్టబోతున్నట్లు ప్రకటించగానే వివిధ పార్టీల నుంచి కాపునాయకులు, వివిధ జిల్లాల నుంచి కార్యకర్తలు వందలు, వేలు, లక్షల సంఖ్యలో ఎగిరి గంతేసి, సంబరపడి తన ఇంటికి వరద వలె వచ్చి పడిపోతారని ఆశపడ్డారు. కాని ఆ ప్రకటన విడుదల చేసిన తర్వాత 'అయ్యోపాపం' అని జాలిపడిన వారు; 'ఎందుకీ ప్రయాస' అని హితవు చెప్పిన వారు; 'డిపాజిట్లు కూడా రావని' భయపెట్టిన వారు తప్పదాసరితో కలిసి పనిచేయడానికి ఎవరూ ముందుకు రాలేదు. ఒకటికి వారం రోజులపాటు రాత్రింబవళ్లు విడుదల లేకుండా తనకు తెలిసిన ప్రతి ఒక్కరికీ ఫోన్ చేసి బ్రతిమలాడినా సారీ చెప్పి తప్పించుకోవడం తప్ప, సరేనని ముందుకు వచ్చిన వారు లేరు. దానితో దాసరికి ఎక్కడలేని నీరసం ఆవహించింది. పార్టీ పెడితే 42 స్థానాలకు అభ్యర్థులు కూడా దొరకని దుస్థితి దాపురించేట్లు కన్పడింది. అంతకు క్రితం కొత్త పార్టీ స్థాపనకు మోహన్‌బాబు చేసిన ప్రయత్నమూ విఫలం కావడంతో తోక ముడవక తప్పలేదు. ఈ ఆర్భాటం వల్ల అందరిలో పరిహాసాల పాలైపోయాడు దాసరి! *


ఇల్లు అమ్మబడును

భక్తవత్సల నగర్‌లో 33 1/3 అంకణాల స్థలంలో షుమారు 10 1/2 అంకణముల స్లాబు యిల్లు అటాచ్‌డ్ బాత్‌రూము, అన్ని వసతులు కలిగిన ఇల్లు అమ్మబడును.

వి. అరుణాచలం
26-1-861, సాయిబాబా మందిరం
ఎదురు వీధి, భక్తవత్సల నగర్,
నెలూరు - 524 004


# నిప్పుకు వాయువు తోడు బిజెపితో మోహన్‌బాబు జోడు!

అటుతిరిగి, ఇటు తిరిగి బిజెపి పంచన చేరిపోయాడు సినీ నటుడు మోహన్‌బాబు. బిజెపి తరపున రాష్ట్రమంతా తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించడానికి సమాయత్తమౌతున్నారాయన. చాలా తెలివైన నిర్ణయమిది. ఆయనకు వ్యక్తిగతంగా రాజకీయ ఆకాంక్షలు లేవు. వున్న రాజ్యసభ సభ్యత్వమే ఆయన అర్హతకు ఎంతో అధికమైనది. తన పట్ల విశ్వాసపాత్రంగా, వీరాభిమానంతో ప్రవర్తించినందుకు నజరానాగా ఎన్‌టి రామారావు ఆయనకు పదవి బహూకరించారు. ఇంకొకరైతే అదీ ఇచ్చి వుండేవారు కారు. అంతకు మించిన రాజకీయ అందలాలేవీ తనకు లభించవు కాబట్టి - వాటికోసం ప్రాకులాడకుండా ముఖ్యమంత్రి చంద్రబాబుపై రాజకీయ కక్ష తీర్చుకోవడం వరకే తన కార్యక్రమాలు పరిమితం చేసుకొంటున్నాడిప్పుడు.

తొలినాటి ఆవేశంలో తానొక పార్టీ పెట్టి చంద్రబాబును ఎదిరించాలని తలపెట్టారు మోహన్‌బాబు. కాని ఆ కోపం చల్లారి, ఆలోచించి చూసేసరికి రాష్ట్రమంతా పర్యటించి, సభలు జరిపించడానికి తనకు యంత్రాంగం లేదన్న విషయం బాగా అర్థమైంది. అందువల్లే బిజెపితో దోస్తీ చేస్తున్నారు.

చంద్రబాబుపై బిజెపి చాలా కక్షగా వుంది. మొదట వాజ్‌పాయి ప్రధానమంత్రి అయినప్పుడు కాని; చివరలో యునైటెడ్ ఫ్రంట్ పతనం తర్వాత ఎన్నికల్లో చీలికను

కొరవ 11 పేజీలో


నూతన సంవత్సర శుభాకాంక్షలు

Sadhana

WISHYOU A HAPPY NEW YEAR
ఎటువంటి విద్యార్హత లేకుండా...
BA/BCom/BSc (maths)/BBA/MA/MCom
Pass in One Sitting BA/BCom/BSc (maths)/MA/MCom
Qualification: Inter Pass / Degree Discontinue
విద్యార్థులతో - కరెస్పాండెన్స్ కోర్సు ద్వారా
BA/BCom/BSc (maths)/MA/MCom/MPhil/MBA/ MCA/MEd/PGDCA/All PG Diplomas
For Details Contact
NIVAS INSTITUTE OF DISTANCE EDUCATION
17/651, Rajaka Street, Nellore - 524 001

భార్గవి ఆటోమొబైల్స్ ప్రై.లి. వారి
నూతన సంవత్సర శుభాకాంక్షలు

మారుతీ వాహన యజమానులకు, మా శ్రేయోభిలాషులకు, సన్నిహితులకు, అభిమానులకు, బంధుమిత్రులకు, నూతన సంవత్సరం "౧౯౯౮" నిత్యకళ్యాణం, పచ్చతోరణాలతో శుభప్రదం, జయప్రదం కావాలని భగవంతుని ప్రార్థిస్తున్నాం.
- మీ కోసం నెల్లూరులో ప్రతిష్టాత్మకమైన భార్గవి ఆటోమొబైల్స్ మారుతీ షోరూం మరియు వర్క్‌షాపు ఇటీవలే ప్రారంభించాము. మీకు కావలసిన సరిక్రొత్త మారుతీ వాహనాలు బుకింగ్స్ ద్వారాగాని, వెంటనేగాని అందచేయబడును.
- అత్యాధునిక కంప్యూటర్ పరికరాలతో, మారుతీ సంస్థ వారిచే శిక్షణ పొందిన మెకానిక్‌లతో మీ వాహనాలకు సర్వీసింగ్, రిపేర్లు చేయబడును.
- అన్ని రకముల మారుతీ వాహనాలకు కావలసిన నికరమైన స్పేర్‌పార్ట్స్ (MGP, SGP) మరియు అదనపు అలంకరణలకోసం మా వద్ద అత్యాధునికమైన, ఆకర్షణీయమైన అన్నిరకముల వస్తువులు సరసమైన ధరలకే లభించును. మారుతీ వాహనాల కొనుగోలుకు ఋణసౌకర్యము ఏర్పాటు చేయబడును.

సదా మీ వాహన పరిరక్షణ సేవలో
మేనేజింగ్ డైరెక్టర్.
MARUTI
BHARGAVI AUTOMOBILES FOR BEST SERVICE
భార్గవి ఆటోమొబైల్స్ ప్రై.లి.
మారుతి వాహనముల ఆథరైజ్‌డ్ డీలర్లు
సేల్స్, సర్వీసు & స్పేర్సు
25-2-97, ఇండస్ట్రియల్ ఎస్టేట్, నెల్లూరు-4. ఫోన్ : 324250, 322313, 322304 (ఫ్యాక్స్)

Welcomes to 1998
Wish You A Happy New Year
CAT
COMPUTER POINT
Near Muthukur Bus-stand, V.R.C. Centre, Nellore. Ph : 327425.
Flash News for Graduates
CAT introduces PEOPLE SOFT Training Shortly

మయూరి
మల్టి క్యుసైన్ రెస్టారెంట్
నెల్లూరు. ☎ 329601, 328659
నూతన సంవత్సర శుభాకాంక్షలతో 31-12-'97 మరియు 1-1- '98 తేదులలో
సా॥ గం॥ 7-30 నుండి...
బఫే డిన్నర్స్
ఈ ఆహ్వానం మీ కోసం ప్రత్యేకం...

లేటెస్ట్ డిజైన్లలో అన్ని మిల్లుల సూటింగ్స్, షర్టింగ్స్, సఫారీలకు జెంట్స్ రెడీమేడ్స్‌కు విచ్చేయండి!
విమల్ జంక్షన్
కాపువీధి
నెల్లూరు - I.
ఫోన్: 325420
అందరికీ అందుబాటు రేట్లలో
తగ్గింపు ధరలకు
మా వద్ద లభించును


Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Offset Printing at Aruna Graphics, Nellore.